రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలి

ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: పారిశుద్య కార్మికులు సకాలంలో విధులకు హాజరై పరిశుభ్రత పనులు సక్రమంగా చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్, మర్రిపల్లిగూడలో సోమవారం ఉదయం ఆమె శానిటేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్‌తో కలిసి పారిశుద్య పనులను పరిశీలించారు. కార్మికుల హాజరు పట్టికను ఆమె చూసి సూపర్‌వైజర్‌ను అడిగి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై ఆమె ఆరా తీశారు. రెండు చోట్ల పారిశుద్య కార్మికుల పనితీరు సంతృప్తికరంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రత కోసం సిబ్బంది పనిచేయాలని ఆమె సూచించారు.

బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలు ప్రదర్శించాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలను మంగళవారం ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గంలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలతో పాటు నారాయణపేట 4 మండలాలు, మహబూబ్‌నగర్ (2) మండలాలు గండీడ్, మమదాబాద్ లలోని బూత్ స్థాయి అధికారులు మంగళవారం ఓటర్ ముసాయిదా జాబితాలను కార్యాలయ నోటీస్ బోర్డులలో ప్రదర్శింపచేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ జాబితాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లయితే, జాబితాలో వారి పేర్లు నమోదు కాని ఎడల 18 సంవత్సరాలు నిండిన యువత జనవరి 1, 2025 నాటికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ వినతి పత్రం సమర్పిస్తున్న సుందరి అనిల్, కరింపూర్ గ్రామస్థులు

బోగస్ ఓట్లును తొలగించాలి

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్

కోట్‌పల్లి,అక్టోబరు 28,ప్రభాతవార్త: బోగస్ ఓట్లును తొలగించాలని కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణీ కార్యక్రమంలో కరింపూర్ గ్రామస్థులతో కలిసి వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కరింపూర్ గ్రామంలో 650, ఓట్లు ఉన్నాయని కోంత మంది 80, ఓట్లుహైదరాబాద్‌కు చెందిన వారు కరింపూర్ గ్రామంలో ఓట్లు ఎక్కించుటకు అప్లికేషన్ చేయటం జరిగిందని 80, మంది ఒక్కరు కుడా మా గ్రామానికి చెందిన వ్యక్తులు కారన్నారు. గ్రామానికి వీరికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కొంత మంది నాయకులు కలిసి స్వర్థం కోసం బోగస్ ఓట్లును ఎక్కించుటకు ప్రయత్నం చేస్తురన్నారన్నారు. గతంలో కుడా అడిషనల్ కలెక్టర్ 12.08,2023, నాడు బోగస్ ఓట్లపై కరింపూర్ గ్రామానికి రావడం జరిగిందని గతంలో కుడా 150, ఓట్లు ఎక్కించుటకు ప్రయత్నం చేస్తే వాటిని తోలగించడం జరిగిందని అదనపు కలెక్టర్‌కు వివరించారు బోగస్ ఓట్లు దరఖాస్తులను వెంటనే పరిశీలించి వాటిని తోలగించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సాధక్, రవి, మైసయ్య, ఏల్లయ్య, ఫక్రోద్దిన్, బందయ్య, నర్సిములు,మైబు,బిచ్చయ్య, ఏల్లయ్య, హశం, నయ్యిం, కరీం, హమాద్‌హుసెన్, కసీం, రషీద్, దేవరాజు, స్వామిదాస్, తదితరులు పాల్గొన్నారు,

విద్యార్థినిపట్ల అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్

విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్

కళాశాల ఆవరణలో యువజన, ప్రజాసంఘాల ధర్నా

ఆందోళన చేస్తున్న ఆయా సంఘాల నాయకులు, విద్యార్థులు

పెద్దేముల్, అక్టోబరు 28, ప్రభాతవార్త: విద్యార్థినిపై ఓ లెక్చరర్ అసభ్యంగా ప్రవర్తించాడు. విద్యాబుద్ధులు నేర్పవలసిన అధ్యాపకుడు వేధింపులకు గురిచేశాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రజాసంఘాల, యువజన సంఘాల నాయకులు సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థినీల పట్ల లెక్చరర్ జమీల్ అసభ్యంగా ప్రవరిస్తు కళాశాలకే చెడ్డ పేరు తెస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.అంతేగాకుండా కళాశాలకు వచ్చెందుకు విద్యార్థినీలు భయపడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవరిస్తున్న లెక్చరర్ జమీల్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ కళాశాలలో పనిచేయకుండా శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు ధర్నా చేయడంతో కళాశాలలో ఉద్రిక్త వాతవరణం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను, ప్రజాసంఘాల నాయకులను సముదాయించిన వారు శాంతించలేదు. వీ వాంట్ జస్టీస్ అంటు నినాదాలు చేయడంతో కళాశాల ఆవరణ రణరంగంగా మారింది. హింది లెక్చరర్ జమీల్‌ను సస్పెండ్ చేస్తామని హామీ ఇచ్చె వరకు ధర్నా విరమించే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. దీంతో రాష్ట్ర మహిళా లెక్చరర్ ఫోరం సంఘం అధ్యక్షురాలు రజిత, జిల్లా ఇంటర్మీడియట్ సమన్వయ అధికారి (నోడల్ అధికారి) శంకర్ విద్యార్థినీలతో కౌన్సిలింగ్ చేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని ద్వారా జరిగిన విషయాన్ని తెలుసుకున్నామని, లెక్చరర్ జమీల్ చేసింది తప్పేనని అతడిపై విద్యాశాఖ కమీషనర్‌కు పిర్యాదు చేస్తామని చెప్పడంతో ప్రజాసంఘాల, యువజన సంఘాల నాయకులు శాంతించారు. లెక్చరర్ జమీల్ అసభ్యకరంగా ప్రవరిస్తున్నాడని విద్యార్థినీలు పోలీసులకు పిర్యాదు చేశారు. విద్యార్థుల పిర్యాదు మేరకు జమీల్‌ను అదుపులోకి తీసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు యు.రమేష్, ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీన్ కుమార్, సందీప్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థినీలనువేధింపులకు గురిచేస్తున్న లెక్చరర్ జమీల్‌ను విదుల నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

లెక్చరర్‌పై కేసునమోదు : ఎస్ఐ గిరి

పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లెక్చరర్‌పై పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా అతనిపై లైంగిక వేధింపుల కేసు, పోక్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.



ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న తిరుపతిరెడ్డి

కొడంగల్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్,అక్టోబర్ 28ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తు రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.సోమవారం కొడంగల్ పట్టణంలోని ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా రూ.6కోట్ల80లక్ష్యల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్‌అండ్‌బీ ప్రభుత్వ అతిథి గృహానికి కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొడంగల్ నుంచి ప్రతినిత్యం వహిస్తున్న సీఎం రేవంత్ ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని,అందులో భాగంగా అనేక అభివృద్ధి కార్య క్రమాలు మంజూరీ కావడం జరిగిందన్నారు.విద్యాభివృద్ధికి గాను కోస్గీలో ఇంజనీరింగ్ కళాశాల,కొడంగల్‌లో మెడికల్,నర్సింగ్,వెటర్నరీ కళాశాలలతో పాటు ఇంటీగ్రేటెడ్ పాఠశాలలు,కళాశాలలు మంజూరీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంతేగాక ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంత రైతులకు కొడంగల్-నారాయణపేట్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించేందుకు గాను పనులకు సంభందించిన టెండర్‌లు పూర్తి కావడం జరిగిందన్నారు.కార్యక్రమంలో కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,పీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, వికారాబాద్, నారాయణపేట్ జిల్లాల గ్రంధాలయ చైర్మేన్‌లు రాజేష్‌రెడ్డి,వార్ల విజయ్ కుమార్, నాగులపల్లి నరేందర్,కొడంగల్,కోస్గీ,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల కాంగ్రేస్ నాయకులు మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కొడంగల్ నయ్యూం, అసీఫ్‌ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, రమేష్,తార్యానాయక్,బాల్‌రాజ్‌లతో పాటు అర్‌అండ్‌బీ డీఈ సురేందర్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో జగద్గురు శంకరాచార్య

ఘనంగా ఆలయ ప్రతిష్ట ముహూర్తం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 28) : ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా దేవాలయ ప్రతిష్ట ముహూర్తం నిర్ణయించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నవంబర్ 25, 26, 27, 28 తేదీలలో ముహూర్తం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే శంకర్ శుభాకాంక్షలు



మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 28) : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నివాసంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డిలతో పాటు మంత్రిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

బాలంపేట్ చెరువులో మొసలి కలకలం

దౌల్తాబాద్,అక్టోబర్ 28,ప్రభాతవార్త: కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని బాలంపేట్ చెరువులో మొసలి కలకలం రేపింది.బాలంపేట్ సమీపంలో ఉన్న చెరువు దగ్గరకు సోమవారంరోజు గ్రామంలో ఉన్నటువంటి కొందరు వ్యక్తులు వెళ్ళగా వారికి మొసలి కనిపించింది.దీంతో వారు భయంతో గ్రామస్తులకు సమాచారం అదించారు.చెరువులో మొసలి ఉందని తెలియగానే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు.గ్రామానికి సమీపంలోనే చెరువు ఉండటంతో బాలంపేట్ నుంచి ఇతర గ్రామాలకు వెళ్లె ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలుగాని, జంతువులు గాని చెరువు దగ్గరినుండి వెళ్ళవలసి వస్తుంది కాబట్టి మొసలి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు ఎలాంటి ప్రాణహాని జరగక ముందే స్పందించి మొసలిని బంధించి తీసుకెల్లాలని ప్రజలు కోరుతున్నారు.

కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం : మాజీ ఎమ్మెల్యే

కుల్కచర్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త : కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని గొరిగడ్డ తండాలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బుగ్య నాయక్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తల కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్త బలిజ రాజు, రాజప్ప, అంగూర్, రమేష్, బాల్య, రాములు, బాలాజీ, తేజ, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ హరిప్రియ

దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, లింగ్యానాయక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 28, ప్రభాతవార్త జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో పెట్టకుండ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు, ధరఖాస్తులు, ఫిర్యాదులను డిఆర్ఓ హరిప్రియతో కలిసి ఆయన స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 71ధరఖాస్తులు అందినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని, జిల్లా సంబంధిత అధికారులు అందరు వెంటనే స్పందించి ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఎప్పటికపుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానయాక్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదును జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. స్వీకరించిన ధరఖాస్తులలో కొన్నింటిని ఆయన సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ వాసుచంద్ర,అధికారులు లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బిఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్

నియోజకవర్గ నూతన కమిటీ సభ్యులతో జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 28) : బహుజన్ సమాజ్ వాదీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో నియోజకవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ సమక్షములో నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మణుగూరు రాంప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్, కార్యదర్శిగా ఎర్ర రాధాకృష్ణ, కోశాధికారిగా దాగెపాక మోజెస్, సోషల్ మీడియా ఇంచార్జిగా కొండేటి మహేందర్‌లను నియమించినట్లు సొంటె శ్రీనివాస్ తెలిపారు. కమిటీ సభ్యులకు జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేసి, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తూ, నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండేటి నర్సింలు, కొండేటి శరత్, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులే దందా నడిపిస్తున్నారు..?

సమావేశంలో మాట్లాడుతున్న షాద్‌నగర్ బీఆర్ఎస్ నేతలు

షాద్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణీలో గందరగోళం

ఎమ్మెల్యే, ఆర్డీవో సమాధానం చెప్పాలి

బిఆర్ఎస్ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్.నటరాజన్ డిమాండ్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 28) : షాద్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ దందా మొదలు పెట్టారని, ఎంపికైన లబ్దిదారుల్లో లేనిపోని గందరగోళం సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్.నటరాజన్ ధ్వజమెత్తారు. సోమవారం బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్.నటరాజన్, మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, కౌన్సిలర్లు కానుగు అంతయ్య, రేటికల్ నందీశ్వర్, ఆలోనిపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, గౌస్ జానీ, సీనియర్ నేతలు యుగంధర్, మహ్మద్ ఎజాజ్ (అడ్డు), సుధీర్, చీపిరి రవి యాదవ్, తదితరులు మాట్లాడారు. పట్టణంలో 1694 ఇళ్లకు గాను 1383 ఇండ్లు మంజూరయ్యాయని గుర్తుచేశారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మరెవరికీ సంబంధం లేకుండా అప్పటి తహసీల్దార్ గోపాల్, తదితర అధికారులు లబ్దిదారులను ఎంపిక చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం మారాక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్దిదారుల విషయంలో కాంగ్రెస్ నాయకులు కొత్త డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అర్హుల ఎంపిక పేరిట ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఫారాల పేరిట ప్రతి ఇల్లు తిరిగి కొత్తగా లబ్దిదారుల ఎంపిక జరుగుతున్నట్లు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పాస్ ఫొటోలు, సంతకాలు సేకరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవలే ఓ కాంగ్రెస్ నాయకుడు సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులకు ఇండ్లు జారీ చేసిందంటూ 1713 ఇళ్లకు సంబంధించి సీరియల్ నెంబర్లు తారుమారు అయ్యే విధంగా ప్రచారం చేశారని పేర్కొన్నారు. పట్టణానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి గత ఫిబ్రవరి 10వ తేదీన సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా గుండ్లకుంట శివారులోని 916 ఇళ్లకు సంబంధించి 766 మందికి మాత్రమే ఇండ్లు మంజూరైనట్లు ఉందని, మిగతా ఇండ్లకు సంబంధించిన వివరాలు ఎందుకు ఇవ్వలేదని అనుమానం వ్యక్తం చేశారు. పట్టణంలో ఇందిరమ్మ కమిటీల పేరిట కాంగ్రెస్ కార్యకర్తలు హల్‌చల్ చేస్తున్నారని డబుల్ బెడ్ ఇండ్లు తమ ప్రభుత్వం ఇస్తుందని గతంలో ఇచ్చిన ఇండ్లు చెల్లవనే విధంగా లబ్దిదారుల వద్దకు వెళ్లి గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పట్టణంలోని 8, 11, 12, 18, 19, 24, 27 వార్డులలో అత్యధికంగా అయోమయాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీల్లో కౌన్సిలర్ చైర్మన్‌గా నియమిస్తున్నామని చెప్పి కాలయాపన చేస్తున్నారని, తద్వారా మున్సిపల్ పరిపాలన సమయం దాటిపోయాక కాంగ్రెస్ కొత్త లబ్దిదారులను ఎంపిక చేసేందుకు మార్గం సుగుమం చేస్తుందని ఆరోపించారు. కొన్ని ఇందిరమ్మ కమిటీలలో మహిళా సంఘాలకు చెందిన వారు లేరని, అదేవిధంగా మరో కమిటీలో అన్నదమ్ములను చేర్చారని ఆరోపించారు. అదేవిధంగా అన్ని పార్టీలను పిలిచి లబ్దిదారుల ఎంపిక విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని చెప్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పుడీ గందరగోళంపై సమాధానం చెప్పాలని బీఆరనఎస్ నేతలు ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సలీం, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, గుండు అశోక్, నవీన్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, చెర్క శివ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో వచ్చిన ఆదాయాన్ని అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తాం : అసెంబ్లీ స్పీకర్

దుకాణా సముదాయ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్,అక్టోబర్ 28, ప్రభాతవార్త: మార్కెట్‌లో వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే పలు అభివృద్ధి పనులకు ఖర్చు చేసేందుకు అనుమతులు వచ్చాయని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో రూ.1.14 కోట్లతో నాతనంగా నిర్మించే 24 దుకాణా సముదాయాల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చారని, అవసరమైన అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. మార్కెట్ లో అవసరమైన ఇతర వసతులకు నిధులు మంజూరు చేయిస్తా ని తెలిపా రు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పది సంవత్సరాలలో చేసిన తప్పులు, స్కాంల వల్లనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని పేర్కొన్నారు. కేటీఆర్, హరీష్‌రావు లు గతంలో చేసిన తప్పులను, ఇచ్చిన జీఓ లు మర్చిపోయి ఇప్పుడు కొత్తగా మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. రేవంత్‌రెడ్డి దెబ్బకి వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వాళ్ళకే అర్థం కావడం లేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే వరకు విశ్రమించరని అన్నారు. వచ్చే అయిదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగబోతుందని, పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగనుందని తెలిపారు. వికారాబాద్ చుట్టూ రూ.850 కోట్లతో రింగ్ రోడ్డు రాబో తుందని, పట్టణంలో ప్రజల సౌకర్యం కోసం అన్ని రకాల మౌళిక వసతులు చేకూరేలా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగు

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన కొలన్ హన్మంత్‌రెడ్డి

మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 129 డివిజన్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, వెంకటేష్, రజాక్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు నేతాజీ యువజన మండలి సభ్యులు

వీరేశంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజ్‌ను నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. ఎన్‌వైఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు, క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్‌గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేస్, పలారం బండి మధు, మాటూరి గణేష్, యాస సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేందుకే పదవులు

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు సాయిబాబా

ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేందుకే కాంగ్రెస్ తమ పార్టీ వారిని పక్కకు పెట్టి, కొత్తగా పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ఇతర పార్టీల నుండి కొత్తగా పార్టీలో చేర్చుకుని వారికి పబ్లిక్ కమీషన్ ఛైర్మన్‌గా, చీఫ్ విప్‌గా, ప్రభుత్వ సలహాదారుగా పదవులు కట్టబెట్టటం చూస్తూ ఉంటే కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన శాసన సభ్యులు సమర్థులు కారా అనే అనుమానం వస్తోందన్నారు. న్యాయస్థానాల సూచనలు కూడా పట్టించుకోకుండా రాజకీయ లబ్ధికోసం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, బి.రాజు పాల్గొన్నారు.

లిడ్‌క్యాప్ సంస్థను సిఎం రేవంత్‌రెడ్డి కాపాడాలి

సమావేశంలో అభివాదం చేస్తున్న మాదిగ సంఘాల నేతలు

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: చర్మకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న లీడ్‌క్యాప్ సంస్థ అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని లీడ్‌క్యాప్‌ను సిఎం రేవంత్‌రెడ్డి సందర్శించి అభివృద్ధి చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్‌మాదిగ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, వివిధ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువగల ఆస్తులను రక్షించాలని ఆయన కోరారు. తెలంగాణ మాదిగ చర్మకారుల రాష్ట్ర సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం లీడ్‌క్యాప్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మూసివేసేందుకు ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. సిఎం లీడ్‌క్యాప్ పునరుద్ధరించేందుకు తగినన్ని నిధులు కేటాయించాలని, లీడ్‌క్యాప్‌కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, పాలక మండలిని నియమించాలని, అభివృద్ధికి 2 వేల కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాల చర్మకారులకు లీడ్‌క్యాప్ ద్వారా శిక్షణ పొందిన వారిని లెదర్ పరిశ్రమలో నియమించాలని ఆచప విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి జెఎసి కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలు సంఘాల నాయకులు చింత స్వామి, మేరి కుమారిమాదిగ, విజయ్ ఆర్య, జన్ను జకరయ్య, సంగీతపు రాజలింగం, నల్లబాబు, పోకల కిరణ్‌మాదిగ, పాలడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రూప్‌బజార్ టిఎస్‌డిపిసిఎల్ ఎ.డి.ఇ గా శీరిష

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 28,ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో ట్రూప్‌బజార్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన శీరిష తెలిపారు .ట్రూప్‌బజార్ ఎడిఇ గా కొనసాగిన శ్రీనివాసు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కార్పొరేట్ కార్యాలయం ఎడిఇ కొనసాగిన శీరిష ఎడిఇగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రూప్‌బజార్, పుత్లీబౌలి, సుల్తాన్‌బజార్ సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులతోపాటు బకాయిలను చెల్లించాలని కోరారు. విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రధాన వ్యాపార కేంద్రాలైన కోఠి, సుల్తాన్ బజార్, బడిచౌడి, ట్రూప్‌బజార్ ప్రాంతాలల్లో అంతేకాకుండా దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యాపారులకు, గృహ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సదర్ సమ్మేళనం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త

సదర్ సమ్మేళణం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషకరమని ,యాదవుల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటుందని కట్టెల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేసారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధి లోని కట్టెల శ్రీనివాస్ యాదవ్ నివాసంలో యాదవులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కట్టెల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ...మాజీమంత్రి కేటీఆర్ బావమరిది ఇంట్లో పార్టీ జరుగుతున్న వార్త తెల్సుకుని పోలీసులు అక్కడికి విచారణకు వెళ్లారని, ఈ సమయంలో ఆ నియోజకవర్గానికి సంబంధంలేని ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లి పోలీసు విచారణను అడ్డుకోవడం సరైన చర్య కాదన్నారు. కేటీఆర్ ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారని, అది తప్పు అని కట్టెల అన్నారు. హైడ్రాను కూడా బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని మూసి సుందరీకరణ పేరుతో అభివృద్ధికి కృషి చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డు కోవడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేస్తామంటూ ప్రకటించి మోసం చేసిందన్నారు. హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉందని, అభివృద్ధిని అడ్డుకుంటే బీఆర్ఎస్ నేతలను ఇళ్ల నుంచి బయటకు రాకుండా అడ్డుకుంటామని కట్టెల హెచ్చరించారు. అంకిత భావంతో హైదరాబాద్ నగర అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైన బీఆర్ఎస్ నేతలు అవాకులు చవాకులు పేలితే తాము చూస్తూ ఊరుకోబోమని ఆయన ఘాటుగా హెచ్చరించారు. తెలంగాణా ఉద్యమ కారులను బీఆర్ఎస్ ఎలా మోసం చేసిందో ప్రజలు

ముఖ్యమంత్రి చిత్రపటానికి యాదవసేన ఆధ్వర్యంలో పాలాభిషేకం చేస్తున్న కట్టెల తదితరులు.

గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. పోలీసులు తమ విచారణను చేసుకోకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడటం దారుణమైన చర్య అన్నారు. రానున్న రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ నాయకులు కట్టెల శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ యాదవ్ సమ్మేళణం ఏర్పాటుకు అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ గౌస్, యాదవ సేన ప్రతినిధులు నీలం శ్రీనివాస్ యాదవ్, పెండ్యం శ్రీనివాస్‌యాదవ్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్ యాదవ్ ,డేగల శ్రీనివాస్‌యాదవ్, బోయిన కిషన్ యాదవ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, హనుమంతరావు యాదవ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల అండ : మంత్రి పొన్నం ప్రభాకర్

చార్మినార్,అక్టోబరు 28 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పాతబస్తీ హైదరాబాద్ పురానీహవేలీలో ఉన్న సెట్విన్ సంస్థను సోమవారం ఆయన సందర్శించారు. అధునాతన వసతులతో రూపొందించిన సెట్విన్ సంస్థ చైర్మన్ నూతన కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటిపురోగతి, ఇతర అంశాలను చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, సెట్విన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాల్ రావుతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్‌పోర్ట్, బ్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం తప్పకుండ ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు కోసం 1978లో ఏర్పాటు చేసిన సెట్విన్ సంస్థను బలోపేతం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. ప్రధానంగా జంట నగరాలతో పాటు సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడ విస్తరించే కార్యక్రమానికి తన శాఖ పరంగా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించటంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనకు సహకరిస్తామని ఆయన తెలియజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా జహీరాబాద్, జడ్చెర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో ఐదు సెట్విన్ కేంద్రాలను ప్రారంభించనున్నామని, రాబోయే కాలంలో దాదాపు యాభై సెట్విన్ శిక్షణ సెంటర్లను నెల కొల్పనున్నామని తెలిపారు. సెట్విన్ సంస్థ ఎండి కె.వేణు గోపాల్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి సెట్విన్ కృషి చేస్తున్నదని, ప్రతీ సంవత్సరం 25 నుంచి 30 వేల మంది యువతీ ,యువకులకు సెట్విన్ పలు కోర్సులలో శిక్షణ ఇస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఏఓ సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్ మొయిజ్‌తో పాటు సెట్విన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాతబస్తీ దూద్‌బౌలి,లలితాబాగ్,ముస్తాఫానగర్‌లకు బస్సులు పునరుద్ధలించాలి

చార్మినార్,అక్టోబరు 28 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని దూద్‌బౌలి, లలితాబాగ్, అరుంధతీ కాలనీ, ముస్తాఫానగర్, ఇందిరానగర్ ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులను తిరిగి పునరుద్దరించాలని పాతనగరం వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాతనగరం దూద్‌బౌలి నుంచి ప్రతీ రోజు వేలాది మంది ప్రజలు పలురకాల పనుల మీదు నగరంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. వందలాది మంది విద్యార్థులు సిటీలోని పాఠశాలలలో చదువుచున్నారు. కాగా గతంలో దూద్‌బౌలి నుంచి సికింద్రాబాద్ వరకు 8డి, హయత్‌నగర్ వరు 72, కోఠి వరకు 73, సనత్ నగర్ వరకు 9 నెంబర్లు గల ఆర్టీసీ బస్సులు నడుస్తుండేవి. ప్రస్తుతం దూద్‌బౌలి నుంచి నగరంలోకి ఒక్క బస్ కూడ తిరగక పోవటంతో దూద్‌బౌలి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దూద్‌బౌలికి బస్సు సౌకర్యంలేనందును ప్రజలు పురానాపూల్, మూసాబౌలి వరకు నడుచుకుంటు వెళ్లి అక్కడ నుంచి బస్సులు ఎక్కి ప్రయాణం చేస్తున్నారు. బస్సులు లేనందున ఆటో వాలాలు ఎక్కువ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులకు బస్సులు వేయాలని పలు మార్లు వినతి చేసినప్పటికి ఫలితం లేకపోయిందని ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. చార్మినార్ నుంచి తీగలకుంట, ముస్తాఫానగర్ ప్రాంతాలకు 70ఎ నెంబరు బస్సులు నడుస్తుండేవి, ఈప్రాంతాలకు కూడ ఆర్టీసీ బస్సులు నడవటం లేదు. ఉప్పుగూడ నుంచి దిల్‌షుక్‌నగర్‌కు 72బి, అరుంధతీ నగర్ నుంచి కోఠికి 75ఎ, లలితాబాగ్ నుంచి కోఠికి 67ఎల్ నెంబర్లు గల బస్సులు తిరుగుతుండేవి. ఈ బస్సులు నడిచే సమయంలో పాతనగరం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం పాతబస్తీకి ఈ నెంబర్లు గల బస్సులను నిలిపి వేయటంతో పాతబస్తీ వాసులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రజలు ఇండ్లకు చేరుకునే సమయంలో నానా అవస్థలు పడుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హైదరాబాద్ పాతనగరంలోని పలు ప్రాంతాలకు నిలిపి వేసిన 8డి. 72, 73, 9, 70ఎ, 72బి, 75ఎ, 76ఎల్ నెంబర్లు గల ఆర్టీసీ బస్సులను తిరిగి పునరుద్దరించి యధావిదిగా నడిపించాలని పాతబస్తీ ప్రజలు కోరుతున్నారు.

అమోయ్‌కుమార్ తీరుతో మాకు తీవ్ర అన్యాయం

-మధురానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్

హైదరాబాద్,అక్టోబర్ 28,ప్రభాతవార్త:

అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టిఅన్నాంలోని పలు సర్వేనెంబర్లలో 1980 లో వెలిసిన మధురానగర్ వెంచర్స్‌లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తమ ప్లాట్లను మాజీ కలెక్టర్ అమయ్‌కుమార్ ఓబిల్డర్ కంపెనీపై పేరును మార్చి తమకు తీవ్ర అన్యాయం చేశారని మదురానర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు అంజనేయులు, సత్యనారాయణ మాట్లాడారు. మద్దిసత్యనారాయణ, బాలరెడ్డి, అచ్చిరెడ్డి నుంచి జిపిఏ హోల్డర్ అయిన ఎంవీరంగాచారి ప్లాట్లు చేసి దశలవారీగా విక్రయించారని ఈప్లాట్లను తాము కొనుగోలు చేశామన్నారు. తమ వద్ద అన్ని డ్యాక్యుమెంట్లు ఉన్నాయని, తీరా ధరణి వచ్చిన తర్వాత తమ ప్లాట్లు ఉన్న భూమిని బిల్డర్స్ కంపెనీ పేరు అప్పటి కలెక్టర్ అమయ్‌కుమార్ మార్చి తమకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. కనీసం తమ డాక్యూమెంట్లను కూడా పరిశీలించకుండా ఏకపక్షంగా వ్యవహరించారని వివాదాస్పద ఈభూమనికి గుట్టుగా కట్టబడెట్టి వారి నుంచి పెద్దఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. కలెక్టర్ చర్యలు వల్ల ప్రస్తుతం ఆభూమిలోకి తాము వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటచర్ చుట్టూ ప్రైవేట్ సైన్యాన్ని మోహరించి భూమిలోకి ఎవరూ రాకుండా అడ్డుకుంటున్నారని ప్రస్తుత మంత్రి, మాజీ మంత్రి తాలూక అని చెప్పి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

తప్పిపోయిన బాలుడిని తల్లి తండ్రులకు అప్పగిస్తున్న ముషీరాబాద్ సీఐ రాంబాబు

ముషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

ఆడుకుంటూ తప్పిపోయిన బాలుడిని ముషీరాబాద్ పోలీసులు కొద్ది గంటలలోనే తల్లి తండ్రులకు అప్పగించటంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ముషీరాబాద్ సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్‌కు చెందిన మహ్మద్ తాజుద్దీన్ కు తకీ అహ్మద్ (3) అనే బాబు ఉన్నాడు. తాజుద్దీన్ కుటుంబం భోలక్‌పూర్‌లో బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండటంతో ఆదివారం భోలక్‌పూర్ వచ్చారు. ఆదివారం సాయంత్రం తకీ అహ్మద్ బయట ఆడుకుంటూ ఎటో వెళ్లిపోయాడు. తకీ అహ్మద్ కనిపించకపోవటంతో కంగారుపడిన కుటుంబసభ్యులు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాజుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాబు చిక్కడపల్లిలో రమాదేవి అనే మహిళ వద్ద ఉన్నట్లు గుర్తించారు. భోలక్‌పూర్‌లో ఏదో షాపింగ్‌కు వచ్చి వెళ్తున్న రమాదేవికి బాబు రోడ్డుపై ఒంటరిగా కనిపించటంతో తప్పిపోయాడని గ్రహించి, చుట్టుపక్కల విచారించినా ఫలితం లేకపోవటంతో ఇంటికి తీసుకువెళ్లిందని సమాచారం. సోమవారం ఉదయం రమాదేవి వద్ద నుండి బాబును తీసుకుని తల్లి తండ్రులకు అప్పగించారు. తప్పిపోయాడని కంగారు పడుతున్న కుటుంబసభ్యులు కొద్ది గంటల వ్యవధిలోనే తమ బాబును పోలీసులు అప్పగించటంతో ఆనందం వ్యక్తం చేశారు. బాబును రమాదేవి కావాలనే తీసుకువెళ్లిందా లేదా అనే కోణంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన ఆకునూరి మురళి

అత్తాపూర్ అక్టోబరు28, ప్రభాతవార్త :

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని మర్యాద పూర్వకంగా కలిసారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి కార్యాలయంలో వీరి భేటి జరిగింది. రాష్ట్రంలోని విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలపైన వీరిరువురూ చర్చలు జరిపారు.

విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్

విజిలెన్స్ అవేర్ నెస్ వారోత్సవాలలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఉపకులపతి ఆల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో భోదన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఈ అవినీతి వ్యతిరేఖ ప్రతిజ్ఞ చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అత్తాపూర్ అక్టోబరు28,ప్రభాతవార్త : ఉపాధ్యాయులను సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ రావు, జిల్లా అధ్యక్షుడు ఖాశీ రావు, తపస్ మండల భాద్యులు బాలకృష్ణలు పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రగనగర్‌లో ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ....మండల కేంద్రంలోని విద్యారంగ సమస్యలను ,ఉపాధ్యాయులు ఆర్థిక విషయాల పట్ల 4 డిఎల, పిఆర్‌సి అమలు చేయాలని అన్నారు. ఎన్నికల్లో ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలు చేయాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయాలని పిఆర్‌సి కమిటీ నివేదికను వేగవంతం చేసి త్వరగా అమలు చేయాలన్నారు. లేనిచో మహా ధర్నాకు పిలపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

సోమవారం తెల్లవారు జామున ఓ యువకుడిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ (21) హైదరాబాద్‌కు వలసి వచ్చి ఓ కంపెనీలో పనిచేస్తూ పంచశీల కాలనీలో నివాసం ఉంటున్నాడు. గుర్తు తెలియని దుండగలు రాజ్ కుమార్‌ను సమీపంలోని అటవి ప్రాంతంలోకి తీసుకెళ్లి గొంతు, వీపుపై కత్తితో పొడిచి హత్య చేశారు. స్థానికులు మృతదేహాన్ని గమనించి 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. బాలానగర్ పోలీసలు సమాచారం అందుకుని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోలీసులు పరిశీలించగా గొంతు, వీపుపై కత్తిపోట్లు ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది

-బిఆర్ఎస్ నేత రవీందర్‌యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. సీయం రేవంత్‌రెడ్డి హాయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత రాజ్యమేలుతుందని ఆయన మండిపడ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందన ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టాడాన్ని ఆయన మీడయా ముఖ ంగా తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి అక్రమాలను బీఆర్ఎస్ అడ్డుకుని తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్‌లో ఏనాడు 144 సెక్షన్‌ను విధించలేదన్నారు. రేవంత్‌రెడ్డిపాలనలో ప్రస్తుతం 144 విధించారన్నారు. ఇదేనా ప్రజాపాలనా అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్బదించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులను, వారి భార్యలను రోడ్డు ఎక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించటం అన్యాయమన్నారు. కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా ఆంక్షలు పెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రజాపాలనని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీకి, స్వేచ్ఛ లేకపోవడమే ప్రజాపాలనా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రతి రంగాన్ని రేవంత్‌రెడ్డి దెబ్బతీశారన్నారు. దేశంలోనే నెంబరు 1 గా ఉన్న తెలంగాణను సర్వనాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొనితెచ్చుకుంటున్నారని ఆయన హెచ్చరించారు.

ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

మణికొండ

సిసి రోడ్డు పనులు ప్రారంభం

తలకొండపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజవర్గం తలకొండపల్లి మండలం వెల్జాన్ గ్రామంలో బీసి కాలనీలో 10 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ జడ్పికో ఆప్షన్ మాజీ సభ్యుడు మూజీబూర్ రహేమాన్ మాజీ ఎంపిసిటి శ్రీనివాసమూర్తిపిఆర్ ఏఈ విక్రమ్‌రెడ్డి కార్యదర్శి శరత్ మాజీ ఉపసర్పంచ్ అజిజ్ నర్సింహ నాయకులు నరేందర్ గౌడ్ వెంకటరెడ్డి విజయ్‌కుమార్ యాదయ్య దర్శన్ అభిలాష్ గౌడ్ విజయ్‌యాదవ్ బాలస్వామి రవి పరంధాములు యాదగిరి నర్సింహ మధు సాయి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కమటం వెంకటయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 రూపాయలు, గ్రామా మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ 2000 రెండు వేలు మొత్త 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీగ్రామ అధ్యక్షుడు రాజు పాండురంగయ్య విష్ణు ఎల్లయ్య అసత్ శ్రీనివాసులు జంగయ్య హుస్సేన్ ఐలయ్య ఈదమయ్య శ్రీశైలం జహంగీర్ గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

డిఏలను, పిఆర్సిని పెండింగ్ బిల్లులు తక్షణ విడుదల చేయాలి

తలకొండపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున ధర్మాగ్రహ దీక్షలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు డిఏలను పిఆర్సిని పెండింగ్ బిల్లులు తక్షణ పరిష్కారం కోరుతూ సోమవారం భోజన విరామ సమయంల తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల శాఖ సభ్యులు చుక్కా శ్రీనివాస్ సుజాత మహేష్ రాధా శ్రావ ణి తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడి ఇరిగేషన్ ఏఈ మృతి

ఘటకేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: రైలు నుంచి ప్రమాదవశాత్తు జారీ పడి ఓవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటకేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘటకేసర్-చర్లపల్లి అప్‌లైన్ పట్టాల పక్కన ఓవ్యక్తి మృతదేహం ఉందని సమాచారం అందడంతో సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. గుర్తుతెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి తలకు తీవ్ర గాయం కావడంతో మృతిచెందాడని తెలిపారు. మృతదేహం వద్ద లభించిన ఆధార్‌కార్డుతో విచారణ జరిపి అతని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడు వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బతాపూర్‌కు చెందిన మంగలి ముత్యాలు (44)గా గుర్తించారు. మృతుడు ఇరిగేషన్ శాఖలో ఏఈగా పనిచేస్తున్నాడని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

ప్రజావాణిలో ధరణి సమస్యకు పరిష్కారం

-9 ఏళ్ల తర్వాత వారసులకు పట్టా పాసుపుస్తకాలు

మనూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త: రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ధరణి పోర్టల్‌లో మాడ్యూలలో సమస్యల కారణంగా సంవత్సరాల తరబడి గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల సమస్యలు నోచుకోక అవస్థలు పడుతున్న ఉదంతాలకు ప్రజావాణి పరిష్కారం చూపించింది. రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించి తమ సమస్యలను కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిష్కరించాలని లబ్దిదారులు ఆనందం వ్యక్త చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని దవ్వూరు గ్రామా నికి చెందిన సుశీల 9 సంవత్సరాల క్రితం మృతిచెందగా తన పేరున ఉన్న సర్వే నంబర్ 36/ఏ ఏ/3 మూడులో 0.15 ఎకరాల వ్యవసాయ భూమి ఇద్దరు వారసులు అమృత్, ప్రేమ్‌కుమార్‌లపై మార్పిడి కోసం తహసీల్దార్‌కు అప్పట్లోనే ధరఖాస్తు చేసుకున్నారు. పేరు మార్పిడి పూర్తికావాల్సి ఉన్నా అధికా రుల నిర్లక్ష్యం, చట్టపరమైన వ్యవహారాలు, భూమి పంపకాల్లో పారదర్శకత కోసం పాటించాల్సిన విధానాల కారణంగా 9 సంవ త్సరాలు బాధ్యులు ఎదురు చూడాల్సి వచ్చింది. ప్రజావాణిలో చేసుకున్న ధరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి పేరు మార్పిడికి సై అన్నారు. రెవిన్యూ అధికారులు 699, 700 ఖాతాలలో పేరు మార్పిడి చేసి పట్టాదారు పాసుపుస్తకాలను అమృత్, ప్రేమ్‌కుమార్‌లకు అందచేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జీవో 371 ద్వారా స్థానికత కొల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయకుండా ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రెండు డీఏలను ఇస్తానని చెప్పి ఒక్కదానిని ప్రకటించడం సరికాదన్నారు. స్థానికత కొల్పోయిన ఉపధ్యాయులకు వెంటనే సోంత జిల్లాకు బదిలిలను చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ మన్నన్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీహరి, మహేష్, ఆంజనేయులు, మాధవి, ప్రమోద్, నరేందర్, ఉమాకాంత్, శ్రీనివాస్, మంగ,రాణి, రాకేష్,లక్ష్మీలు తదితరులు పాల్గొన్నారు.

మూలధన సంరక్షణపై సమయం ఆసన్నమైంది

పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ పీఎల్‌క్యాపిటల్ అసెట్ మేనేజ్‌మెంట్ విభాగం భారతదేశంలో అత్యంత విశ్వస నీయ ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటైనటైన ప్రభుదాస్ లిల్లాధర్ తన తాజా పీఎంఎస్ స్ట్రాటజీ అప్‌డేట్స్ అండ్ పిఎంఎస్ స్ట్రాటజీ అప్‌డేట్స్ అండ్ ఇన్‌సైట్ నివేదికలో దాని అత్యాధునిక పరిమాణాత్మక నమూనాలను హైలైట్ చేసింది. రిటర్న్ మాగ్నిమైజేషన్‌పై దృష్టిసారించడం మూలధన సంరక్షణ రిస్క్ కనిష్టీ కరణ మోడ్‌లో ఉండాల్సిన సమయం ఇది అనిసూచిస్తున్నాయి.

పెండింగ్‌లోఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి

రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కెవై ప్రణయ్

శంషాబాద్,అక్టోబర్ 28,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవై ప్రణయ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులతో కలిసి శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో రవీందర్ దత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవై ప్రణయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు గత 6 సంవత్సరాలనుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష సతీష్ సాయి స్పందన సోనాలి ప్రవళిక తరుణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ బాయ్స్‌కు ఖాళీ సిలిండర్లు ఇవ్వవద్దు

ప్రియాంక గ్యాస్ సర్వీసెస్ సూచన

శంషాబాద్,అక్టోబర్ 28,ప్రభాతవార్త: గ్యాస్ సిలిండర్లు సప్లయ్ సప్లై చేసే బాయ్స్‌కు ఖాళీ సిలిండర్లు అప్పగించరాదని శంషాబాద్‌లోని ప్రియాంక గ్యాస్ సర్వీసెస్ కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. సిలిండర్లు డోర్ సిలిండర్లు డోర్ డెలివరీ చేసే బాయ్స్‌కు ఖాళీ సిలిండర్లు కానీ వారి వ్యక్తిగత అకౌంట్లో డబ్బులు జమ చేయడం కానీ చేయకూడదని తెలిపారు. గతంలో సంస్థలో పనిచేసి మానివేసిన కొంతమంది డెలివరీ బాయ్స్ కస్టమర్ల ఇళ్లవద్దకు వెళ్లి ఖాళీ సిలిండర్లు ఇవ్వాలని తర్వాత వాటిని మీకు అప్పగిస్తామని బెబుతున్నట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని తెలిపారు. ఎవరికీ ఖాళీ సిలిండర్లు ఇవ్వకూడదని వారు తెలిపారు. కస్టమర్లకు ఎవరికైనా ఏదైనా అవసరం ఉన్న అనుమానం ఉన్న 9000222598 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని వారు సూచించారు.

మున్సిపల్ మాస్టర్ ప్లాన్ డిపాజిట్ సర్వేలో మొదటి దశపూర్తి

సర్వే ఆఫ్ ఇండియా టీం డిటిపిసి టీం మున్సిపల్ సిబ్బందిని అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్

వికారాబాద్ రూరల్,అక్టోబర్ 28,ప్రభాతవార్త: వికారాబాద్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే మొదటి దశ సోమవారం నాటికి పూర్తియిందని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి ముంజుల రమేష్ అన్నారు. సర్వే ఆఫ్ ఇండియా టీం ఆధ్వర్యంలో అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా గత 10 రోజులగా డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించిన మాస్టర్ ప్లాన్ సర్వే మొదటి దశను విజయవంతంగా పూర్తి చేసిన సర్వే ఆఫ్ ఇండియా టీమ్ డిటిసిపి టీమ్‌తో పాటు మున్సిపల్ సిబ్బందిని చైర్‌సర్సన్ అభినందించారు. ఇట్టి సర్వే రిపోర్టు ను ప్రభుత్వానికి పంపించి పూర్తి మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుందని చైర్‌పర్సన్ వెల్లడించారు. ఈ కార్ య్రమంలో డిఈ రాకేష్‌రెడ్డి టిపిఓ వేణుగోపాల్ సర్వే ఆఫ్ ఇండియా టీమ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌డి వైఖరిని నిరసిస్తూ ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

వికారాబాద్ రూరల్,అక్టోబర్ 28,ప్రభాతవార్త: వికారాబాద్ శాఖ ఎల్ఐసి కార్యాలయం ఎదుట బ్యాచులు ధరించి నిరసన తెలపారు. డిఆర్‌డి వైఖరిని నిరసిస్తూ ఏజెంట్లు ఆందోళనకు దిగారు, మా డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగుతుందని అన్నారు. ఎల్ఐసి 1964 లియాపి వికారాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు శ్రీనివాస్ కార్యదర్శి మాణిక్‌రెడ్డి కోశాధికారి శేఖర్‌స్వామి కన్వీనర్ మనోహర్‌రెడ్డి నరసింహారెడ్డి రవిచంద్ర సీనియర్ నాయకులు సిబికే రెడ్డి కృష్ణారెడ్డి కెఎస్ఎన్‌రెడ్డి హరిశంకర్ గౌడ్ రమికుమార్ సురేష్ మన్మోహన్‌గౌడ్ జగన్నాథ్ రెడ్డి అనంత్‌రెడ్డి రాజిరెడ్డి దివాకర్‌రెడ్డి మహిళా ఏజెంట్లు రాధాబాయ్‌తదితరులు అధిక సంఖ్యంలో పాల్గొన్నారు,

అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కేశంపేట్, అక్టోబర్ 28,ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో రైతువేదిక వద్ద మంగళవారం రైతులకు వరికోత మరియు పత్తి తీయుట యాసంగి పంట మొక్కజొన్న పంట సాగులను సోయాబీన్ పెసర్లు కొనుగోలుకు సంబంధించిన విషయాల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శిరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు ఉదయం 10 గంటలకు అల్వాల రైతువేదిక వద్దకు రావాలని ఆమె రైతులకు సూచించారు.

అల్లాదుర్గం పిహెచ్‌సిలో 24 గంటల సేవలు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కొనసాగుతున్న పిహెచ్‌సిలో త్వరలో రౌండ్ ద క్లాక్‌గా(24 గంటలు) వైద్యసేవలు అందిం చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా ప్రకటించారు. మండలంలో పెండింగ్‌లోఉన్న పోలీసు సర్కిల్ కార్యా లయం, ఐసిడిఎస్, పంచాయితీ రాజ్ డిప్యూటీ కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ స్థలాలను వెంటనే పరిశీలించాలని మెదక్ ఆర్‌డిఓ రమాదేవికి మంత్రి ఆదేశించారు.

వరిపడుగకు నిప్పు

చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త: గుర్తు తెలియని దుండగులు వరి పగుగకు నిప్పు పెట్టిన సంఘటన మండల పరిధి గజగట్లపల్లిలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తాడెపు శోభ ఎకరన్నర పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంది. ఆది వారం ఉదయం కూలీలను పెట్టి వరి పంటను ఒకదగ్గర పెట్టించింది. అర్ధరాత్రి సమయంలో వరిపడుగు చుట్టూ గడ్డివేసి గుర్తుతెలియని దుండగులు నిప్పంటిం చారు. అటుగా వెళ్లిన రైతులు గమనించి మంటలను ఆర్పివేశారు. రూ. 50వేల పంట నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో కొందరిపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని శోభ తెలిపింది.

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరణ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధి కారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమ వారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్ల క్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా లోని వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాంత్రికరణ యాజమాన్య పద్ధతులపై అవగాహన

షాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : రైతులు పెట్టుబడులు తగ్గిస్తూ అధిక దిగుబడులు సాధించాలని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్.ఆర్.కె మతూర్ అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్, భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రబీ నూనె గింజల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధిక దిగుబడులనిచ్చే కుసుమ సాగులో యాంత్రికరణ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కుసుమ సాగులో యాంత్రీకరణ, ఆధునిక పరిజ్ఞాన, యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పెట్టుబడులు తగ్గిస్తూ మంచి దిగుబడులు సాధించిన మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి, రేగడిదోస్వాడ గ్రామానికి చెందిన రాజారత్నంలను ఉత్తమ రైతులుగా గుర్తించి వారిని ఘనంగా సన్మానించి, అవార్డులను అందజేశారు. కుసుమ సాగును ప్రోత్సాహించిన సేవా స్ఫూర్తి, ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలించాలి

షాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : మానవ అక్రమ రవాణ నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చేవెళ్ల ఇంచార్జీ సీడీపీవో సునీత, ఎంపీడీవో ఆపర్ణ, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బాలరామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు మానవ అక్రమ రవాణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణను ఆరికడుదామన్నారు. మానవ అక్రమ రవాణ అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ, ఎంతోమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న పేద, మద్యతరగతి వలస కార్మికులు ఎక్కువగా గురి అవుతున్నారన్నారు. ఉద్యోగం, ప్రేమ పెళ్లిళతో మోసం చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. మానవ అక్రమ రవాణను అదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించుకోవచ్చున్నారు. ప్రజ్వల సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణ కొరకు ప్రజ్వల సంస్థ గత 28సంవత్సరాల నుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న 28600మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించామన్నారు.ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, సృజనరాణి, పారిజాత, శ్రీలక్ష్మి, ప్రజ్వల స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, సిబ్బంది అంబర్‌సింగ్, మితాళిరాజ్, కేశవ్, షాబాద్, మొయినాబాద్ మండలాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు సోమవా రం సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సంద ర్శించారు. ఈ సందర్భంగా అధునాతన వసతుల తో రూపొందించిన సంస్థ చైర్మన్ కార్యాలయాన్ని చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డితో కలసి మంత్రి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సెట్విన్ పురోభివృద్ధిపై చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్‌రావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్‌పోర్టు, ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం అందిస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. జంట నగరాల్లో నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి సెట్విన్ సంస్థను స్థాపించినట్లు గుర్తు చేశారు. జంట నగరాల తోపాటు సెట్విన్ మినీబస్సు సర్వీసు లను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించే కార్యక్రమానికి రవాణ శాఖపరంగా సహకారం ఉం టుందని భరోసా ఇచ్చారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవ లను సెట్విన్ ద్వార అందిం చడం తో పాటు మహిళ లకు ఉపాధి అవకాశాల కల్పనకు సహకరిస్తామ న్నారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ సేవలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో జహీరాబాద్, జడ్చర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో సెట్విన్ శిక్షణ కేంద్రా లను ప్రారంభించనున్నామన్నా రు.రాబోయే రెండేళ్ల లో 50 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం 25 వేల మంది నిరుద్యోగు యువతకు శిక్షణ అందించి వారు ఉపాధి పొందేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ అధికారి సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్‌మోయిజ్, సిబ్బంది పాల్గొన్నారు.

పశుగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్‌ను పశుసంవర్ధకశాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 అక్టోబర్ 2024 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు 4 నెలలు పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారని తెలిపారు.ఈ సేకరణలో పశువులతో పాటు పందులు, కుక్కలు, కోళ్ల వివరాలను సైతం సేకరిస్తారని తెలిపారు. పశుగణన పూర్తిచేసిన తర్వాత వాటి సంఖ్య ఆధా రంగా వ్యాక్సిన్లు, సబ్సిడీ దాన, ఇతర పథకాల రూపకల్పన ప్రభుత్వానికి సులభంగా అవుతుందాన్నరు. ప్రతి ఒక్కరూ తమ వద్దకు వచ్చే పశుగణన అధికారులకు పశువుల వివరాలను అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్వో నాగరాజమ్మ, పశుసంవర్ధకశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా ఆదనపు కలెక్టర్‌గా మంచు నగేష్

సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 28, ప్రభాతవార్త: మెదక్ జిల్లా ఆదనపు కలె క్టర్‌గా మంచు నగేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ల బదిలిలలో భాగంగా వనపర్తి జిల్లా ఆదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచు నగేష్‌ను మెదక్ ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) బదిలిచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మెదక్ ఆదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లును వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలిచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మెదక్ ఆదనపు కలెక్టర్‌గా బదిలీఅయిన మంచు నగేష్ గతంలో సంగారెడ్డి ఆర్డీఓగా,ఇంచార్చి డిఆర్ఓగా బాధ్యతలు నిర్వహించారు.

కల్తీ లేని ఆహారాన్ని అందించాలి : కలెక్టర్

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే క్యాంటిన్ నిర్వహణపై ఇచ్చిన శిక్షణను హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామానికి చెందిన మహిళా సంఘ సభ్యురాలు బొమ్మగాని సునీతహరిబాబు 10 రోజుల శిక్షణను సోమవారం పూర్తి చేసుకోగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సర్టిఫికెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు పొందిన శిక్షణ ద్వారా వచ్చిన నైపుణ్యంలో క్యాంటిన్ ఏర్పాటు చేసుకుని మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడం తోపాటు ఆర్థికంగా ఎదగా లని కలెక్టర్ సూచించారు. మహిళలు అర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన మహిళా శక్తి కార్యక్రమం ద్వార మహిళలు వ్యాపారాలు చేసుకోవాలన్నారు. శిక్షణ తీసుకున్న మహిళలు క్యాంటిన్‌కు వచ్చే వినియోగదారులకు కల్తీలేని ఆహారాన్ని అందించాలని సూచించారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి : ఎమ్మెల్యే

నర్సాపూర్ రూరల్, అక్టోబరు 28,ప్రభాతవార్త: రైతులు పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాగజ్ మద్దూర్, నత్నయపల్లి, పెద్ద చింతకుంట, చిప్పలతుర్తి, జక్కపల్లి, ఆద్మాపూర్ గ్రామాలో ప్రాథమిక సహకర సంఘం ఆధ్వర్యంలో అలాగే మహ్మదాబాద్‌లో గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు.మున్సిపల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులు నయిం ఉద్దిన్,పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపీవో వైద్య శ్రీనివాస్, ఏపీఎం గౌరి శంకర్,పార్టీ అధ్యక్షులు బోగ శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్ పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఆర్డీవోగా ఎన్ఆర్ సరిత

మహబూబాబాద్ డీఆర్‌వోగా ఆర్డీవో వెంక

బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం



సభ్యత్వ నమోదులో పాల్గొన్న మచ్చ సుధాకర్

జిల్లెడుచౌదరిగూడ, అక్టోబరు 28,(ప్రభాతవార్త): బిజెపి అధికారంలో ఉంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల, పద్మారం గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని నిర్వహించారు. మచ్చసుధాకర్‌రావు మాట్లాడుతూ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో బీజెపి అధికారంలో రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని అన్నారు. పార్టీ సభ్యత్వాలు అధికంగా చేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమురు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీసర్పంచ్ గూడవెంకటస్వామి, భూపాచారి, అంజనేయులు, లక్ష్మీ నారాయణ, మల్లేష్, మహెందర్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగపరుచుకోవాలి

గ్రామసభలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్

జిల్లెడుచౌదరిగూడ, అక్టోబరు 28,(ప్రభాతవార్త): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అర్హులైప ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని టెక్నికల్ అసిస్టేంట్‌వినోద్‌కుమార్‌అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వార ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన నూతనపనులను గుర్తి ంచినట్లు ఆయన పెర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టేంట్ లక్ష్మయ్య, యాదగిరి, నర్సింహులు తదితరులున్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

చట్టాల గురించి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ

బొంరాస్‌పేట్,అక్టోబరు 28,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్ అవరణలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందిని ఎస్ఐ అబ్దుల్‌హుఫ్ తెలిపారు. పోలీస్‌అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నతపాఠశాల బొంరాస్‌పేట్‌లో చదువుతున్న విద్యార్థులతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వివిధ చట్టాలు, రికార్డులు, ఎఫ్ఐఆర్, ఆయుధాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన, వాసరచన పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులు అందించి నిర్వహిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

క్షజిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 28,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదనిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామానికి చెందిన తట్టపల్లి రాజు హత్య కేసులో గంజెటి అదే గ్రామానికి చెందిన అంజయ్యకు జీవితకాల శిక్ష విధించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ సోమవారం తెలిపారు. 2020 సంవత్సరం ఆగస్టు 15వ తేదిన డబ్బుల విషయంలో రాజు, అంజయ్యలు గొడవ పడి హత్య చేసుకునే వరకు వచ్చింది. అయితే ఈ తొమ్మిదవ తరగతి అదనపు జిల్లా సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి హారీష్ నిందుతుడికి జీవితకాలం శిక్ష, 15వేల జరిమాన విధిస్తు తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు

నూతన గ్రంథాలయ భవనంకు భూమిపూజ

భూమిపూజ నిర్వహిస్తున్న పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్,అక్టోబరు28,ప్రభాతవార్తః కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి జిల్లా గ్రథాలయచైర్మన్‌రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలోనూతనగ్రంథాలయ భవనం, పాఠశాల అదనపు తరగతిగదుల నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వ హించారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అవరణలో 65లక్షల రూపాయలతో నూతన గ్రథాలయభవనం, పాఠశాలకు అదనపు గదుల నిర్మాణంకోసం 27 లక్షల రూపాయలు మంజూరైన సందర్భంగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను 29మంది లబ్దిదారులకు అందించడం జరిగింది. అర్టికల్చర్ శాఖద్వార మంజూరైన స్ప్రేక్లర్లను రైతులకు అందించడం జరిగింది. మండల విద్యాధికారి హరిలాల్, పీఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, పార్టీ అధ్యక్షులు నర్సిములు గౌడ్, పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు అంజిలిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములుగౌడ్, మార్కెట్ డైరెక్టర్‌మల్లేషం, దేశ్యనాయక్ ,రాంరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి



సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్,అక్టోబరు28,ప్రభాతవార్తః తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్రశాఖ పిలుపుమేరకు తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ తహసీల్దార్ కార్యలయంలో ఆర్ఐ శిరీషకు వినతిపత్రం అందించడం జరిగిందని జిల్లా ఉపాధ్యాక్షులు బాకారం మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి దశలో ఈ నెల 22న పాఠశాలస్థాయిలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందని, రెండవ దవలో తహసీల్దార్లకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం 5డిఎలు పెండింగ్‌లో ఉండగా ఒకటి మాత్రమే క్యాబినేట్ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని అలాగే పిఆర్‌సీ కమిటీ నివేదిక 2024 ఇప్పటి వరకు ప్రభుత్వానికి సమర్పించ లేదన్నారు. పిఆర్‌సీ కమిటీ నివేదికను వెంటనే ప్రభుత్వంకు అందించాలన్నారు. ఈ కుబేర్‌లో గత సంవత్సరకాలంగా జీపిఎఫ్ బిల్లులు, మెడికల్ బిల్లులు, టీఎస్‌జిఎల్ఐ ఫైనల్ బిల్లులు, సరెండర్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని వాటికి వెంటనే పరిష్కరం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. మార్చి నెల నుండి రిటైర్డ్ అయిన వారికి రావాల్సిన బకాయిలు, గ్రాట్యుటీ, కమ్యుటేషన్, జిపిఎఫ్, ఈవెల్స్‌ను వెంటనే చెల్లిచాలన్నారు. తపస్‌మండల అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, మాధవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీ సామాజిక తనిఖీ సమావేశం

దోమ,అక్టోబరు28 ప్రభాతవార్త : నేడు మంగళవారం నాడు దోమ మండల కేంద్రములోని ఉపాధిహామిపథకం కార్యాలయము ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం సామాజిక తనిఖీ కార్యక్రమము నిర్వహించనున్నట్లు దోమ మండల పరిషత్ అబివృద్ధి అదికారి మహేశ్‌బాబు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మండలములో గత సంవత్సరము ఏప్రిల్2023నుండి ఏప్రిల్ 2024 వరకు ఒక సంవత్సరములో గ్రామ పంచాయతీల్లో చేసిన అబివృద్ధి కార్యక్రమాలపై సామాజిక తనిఖీ బృందం వారు గ్రామాల్లో పర్యటించి పనులను పరిశీలించి రిపోర్టు తయారు చేశారని అన్నారు. ఈ తనిఖీ రిపోర్టులను జిల్లా అదికారులు, మండలస్తాయి అదికారులు, ప్రజాప్రతినిదుల సమక్షములో గ్రామాల వారిగా చదివి వినిపిస్తారనిజిల్లా అదికారులు సమీక్ష జరిపుతారని ఈ సమావేశానికి అందరు హజరు కావాలని కోరారు.

నిరుద్యోగ యువతకు అవగాహన సదస్సు

ఆమనగల్లు, అక్టోబరు 28, ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలపై మినిస్ట్రీఆఫ్ మైక్రోస్మాల్ మీడియం (ఎంఎస్ఎంఈ) ఆధ్వర్యంలోని రుణాలు, దరఖాస్తు విధానాలపై అవగాహనసదస్సు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌సభ్యుడు మల్లురవి స్కిల్ డెవలప్‌మెంట్ సభ్యుడిగా నియమితులైన నేపథ్యంలో నిరుద్యోగయువతకు ఉపాధిఅవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు తన నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గనిరుద్యోగయువతకు విడతలవారీగా అవగాహన కల్పిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గాలపల్లి గ్రామంలోని తేజాకన్వెన్షన్ హాలులో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 400మంది నిరుద్యోగ యువత అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితోపాటు పరిశ్రమశాఖ, బ్యాంకుల అధికారులు హాజరై పలుఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యుడు కసిరెడ్డినారాయణరెడ్డి మాట్లా డుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంచి స్పందన వచ్చిందన్నారు. సొంతంగా చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు నెలకొల్పేందుకు సబ్సిడీలతో కూడినరుణాలు కూడా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటుతో ఉపాధి లభించడమే కాకుండా మరికొందరికి జీవనోపాధి లభిస్తుందన్నారు. ఎంఎస్ ఎంఈ పై పూర్తి

అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అవగాహన పెంపొందించుకుని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీమల్లు రవి నిరుద్యోగ యువత ఆర్థిక స్వావలంభన కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారు. అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు కాంగ్రెస్ అధ్యక్షుడు యాటనర్సింహ్మా, బిక్యనాయక్, మెకానిక్‌బాబా, విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు పాలకవర్గం సన్మానం

-భాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్

ఘట్‌కేసర్,అక్టోబరు 28, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా బి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఆయన బదిలీపై ఘట్‌కేసర్‌కు వచ్చారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌ముళ్లిపా వనిజంగయ్య యాదవ్‌తో పాటు కౌన్సిలర్లు నూతన కమీషనర్‌కు స్వాగతం పలికి శాలువా, పూల దండలతో సన్మానించి పూలమొక్కను అందజేశారు. ప్రజాసమస్యలను పరిష్కరించి మున్సిపల్ అభివృద్ధికి కృషిచేయాలనివారు కోరారు. అనంతరం కమీషనర్ కార్యాలయంలోని ఆయా విభాగాలను పరిశీలించి సిబ్బందితో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. ఇక్కడ 15 నెలల పాటు కమీషనర్‌గా విధులు నిర్వహించిన సాబేర్‌ఆలీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కుబదిలీఅయ్యారు. ఆయన మున్సిపల్‌పాలకవర్గం సన్మానించి వీడ్కోలు పలికింది. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగులమాధవరెడ్డి, మేనేజర్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట ్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, షేక్‌జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన కౌన్సిలర్ శశికళ దేవేందర్

ఘట్‌కేసర్, అక్టోబరు28, ప్రభాతవార్త: మహనీయుల జీవిత చరిత్రలను యువత తెలుసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 185వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు కేశవపట్నం అంజనేయులు, బండారు రాందాసు, బర్ల రాధాకృష్ణ, మెడబోయిన శంకర్‌బాబు, శివరా త్రి సురేశ్, మల్లేశం, అంజయ్య, జగదీష్, శ్రీరామ్, నవీన్‌కుమార్, వెంకటేశ్వర్లు, గణేశగౌడ్, కళ్యాణ్‌శ్రీనివాస్, నిఖిల్, ఉపేందర్, విష్ణు, సచిన్, అఖిల్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మానవతా దృక్పథంతో సేవ చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చనగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త : పేదలకు మానవతా దృక్పథంతో సేవ చేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చనగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీవాసుల ఆడపడుచులకు దీపావళి కానుకలను మైనార్టీ చైర్మెన్ యూసుఫ్ ఖాద్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవ భాస్కర్‌రెడ్డితో కలిసి ఆయన పేదలకు ఆహార పదార్థాలు, చీరలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదవర్గాలకు మన దగ్గర ఉన్నంతలో ఎంతో కొంత మేరకు మానవతా దృక్పథంతో పేదలకు సేవ చేయాలని సూచించారు. ప్రతి నాయకుడు వివిధ రకాల పండుగల పేరుతో వృథా ఖర్చులను చేయకుండా పేదలను ఆదుకుంటే ఎంతో కొం తమేరకు పేదరికం పోతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు వత్తుల రఘుపతి, మురళిదర్‌రెడ్డి, కూనయాదయ్య, పాండురంగారెడ్డి, మల్లేష్, జగన్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు పిచ్చిమొక్కల తొలగింపు

రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిస్తున్న తూంకుంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 28, ప్రభాతవార్త : గ్రామాల మధ్య గల రోడ్డుకు ఇరువైపుల రోడ్డు ప్రమాదాలు జరిగే విధంగ పిచ్చిమొక్కలు విచ్చలవిడిగా పెరగటంతో ప్రమాదాలను నివారించటానికి పిచ్చిమొక్కలను తొలగించటానికి తూంకుంట మున్సిపాల్టీ అధికారులు, సిబ్బంది శ్రీకారం చుట్టారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య గల రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కలు ఉండి ప్రమాదాలు జరుగుతున్నట్లు దీనిని తొలగించాలని ఆయా గ్రామాలవారు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌కు విన్నవించటంతో కమిషనర్ స్పందించి వెంటనే పిచ్చిమొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించటంతో మున్సిపల్‌శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.రేణుక, జవాన్లు రజిని, కవిత, స్వామిలు, సిబ్బందితో కలిసి పిచ్చిమొక్కలను తొలగిస్తున్నారు.

ఈ రూట్‌లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు ఉండటంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతుండటంతో మున్సిపల్ కమిషనర్ స్పందించి వాటిని తొలగించటానికి చర్యలు చేపట్టారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిగా ఈ రోడ్డు శుభ్రం కానున్నట్లు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ పేర్కొన్నారు.

తెలంగాణకు భద్రాచల రామయ్య అండ

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

భద్రాచలం ఆలయంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 28) : భద్రాలచం సీతారామ చంద్ర స్వామి కృపతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉంటారని బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్‌నగర్ సీనియర్ నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం భద్రాలచం రామయ్య ఆలయాన్ని దర్శించుకున్నట్లు స్థానిక మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక నేతలు, మాజీ పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్, బీజేపీ సీనియర్ నేత ధర్మ, రాజేష్‌లతో కలిసి రాములవారిని దర్శించుకున్నట్లు పేర్కొ న్నారు. శ్రీరామ చంద్రుడి కృపాకటాక్షంతో ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. బీజేపీ అధిష్టానం ఈ ప్రాంతానికి సభ్యత్వ నమోదు ఇంచార్జిగా నియమించిందని ఆయన తెలిపారు.

ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.1,11,116 విరాళం

ఆలయ నిర్వాహకులకు విరాళాన్ని అందజేస్తున్న కట్ట చంద్రశేఖర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 28) : ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి కట్ట చంద్రశేఖర్ రూ.1,11,116 రూపాయల విరాళం అందజేశారు. ఆయన తాత కీ॥శే॥ కట్ట వెంకయ్య, తండ్రి కీ॥శే॥ కట్ట ప్రభులింగంల జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి సహకరించిన కట్ట చంద్రశేఖర్‌ను గ్రామస్థులు అభినందించారు.

కీసర డివిజన్ నూతన ఆర్డీఓగా సైదులు నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 28, ప్రభాతవార్త : కీసర డివిజన్ నూతన ఆర్డీఓగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సైదులు నియమితు లయ్యారు. మేడ్చల్ జిల్లా కీసర డివిజన్ నూతన ఆర్డీఓగా జిల్లా కలెక్టరేట్‌లో ఎస్‌డిసి (ఎల్ఎ) ఇండస్ట్రీస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సైదులు నియమితులయ్యారు. కీసర డివిజన్ ఆర్డీఓగా విధులు నిర్వహించిన కె.వెంకట ఉపేందర్‌రెడ్డి సిరిసిల్ల డివిజన్ ఆర్డీఓగా బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగ పలువురు ఆర్డీఓలను బదిలీలు చేయటంతో వీరు సైతం బదిలీ అయ్యారు.

..జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి బదిలీ

..మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి (డిప్యూటీ కలెక్టర్) భువనగిరి నూతన ఆర్డీఓగా బదిలీ అయ్యారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం పలువురు డిప్యూటీ కలెక్టర్లను బదిలీలు చేయటంతో ఆయన జిల్లా నుంచి బదిలీ అయ్యారు. ఎస్.హరివర్ధన్‌రెడ్డి.

మండల మాజీ వైస్ఎంపిపికి పితృవియోగం

శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పలువురు నాయకులు

శామీర్‌పేట, అక్టోబరు 28, ప్రభాతవార్త : కొల్తూర్ గ్రామాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి సందర్శించారు. సోమవారంమూడుచింతలపల్లి మండల మాజీవైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి తండ్రి మంద రాఘవరెడ్డి అనారోగ్యంతో ఉండి మృతి చెందటంతో డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి కొల్తూర్‌కు విచ్చేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి మంద శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి. వేణుగోపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి. నర్సింలుయాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు కూడ పాల్గొని ప్రగాఢ సంతాపం తెలిపి మాజీ వైస్ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డిని పరా మర్శించారు. పలువురు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

జినోమ్‌వాలీ ఇన్‌స్పెక్టర్‌గా కందూరు వెంకట్‌రెడ్డి

శామీర్‌పేట, అక్టోబరు 28, ప్రభాతవార్త : తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్పెక్టర్‌గా కందూరు వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్‌లో ఆయన నూతన సిఐగా బాధ్యతలు చేపట్టారు.

మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో డిఐగా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డి తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పిఎస్‌కు సిఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. జీనోమ్‌వ్యాలీ పిఎస్ సిఐగా విధులు నిర్వహించిన యాదయ్య బాచుపల్లి పిఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన బదిలీతో నూతన సిఐగా కందూరు వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

మట్టి,బిటి రోడ్లు కోతకు గురైనా పట్టించుకోని అధికారులు

గొడుగోనిపల్లి దగ్గర కోతకు గురైన బిటిరోడ్డు

దోమ,అక్టోబరు 28 ప్రభాతవార్త : రోడ్డు బాగుంటే ప్రయాణికులు సుక్షితంగా ప్రయాణం జరిపి ఇంటికిచేరుకుంటారు. కానీ రోడ్డు బాగులేకుంటే మరచిపోయి వాహనాలు గుంతల్లోపడి ప్రయాణీకులుగాయాలపాలు అవుతారు, ఆసుపత్రిల చుట్టుతిరిగి డబ్బులుఖర్చు పెట్టుకొని ప్రాణాలు పోగొట్టుకునేపరిస్థితి వస్తుంది. కుటుంబం చిన్నాభిన్నం అయి వీధినపడుతుంది. ప్రభుత్వాలు మారినరోడ్లు బాగుపడడం లేదు. ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయలు వృధా ఖర్చు చేస్తున్నాయి కానీ ప్రజలకు ఉపయోగపడే పనులు చెయ్యడం లేదు. గ్రామాల్లోకి వెళ్ళె రహదారులు, రోడ్లకు ఇరువైపుల పొదలు పెరిగిరోడ్లపైకి వచ్చాయి. వరదలకు మట్టి, రోడ్లు కొట్టుకుపోయి అధ్వాన్నంగా ఉన్నాయి. వాటి పనులు చేసేందుకు నిధుల కొరత, చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రక్టర్ల ఆవేదన ఇలాచెప్పుకుపోతే రోడ్లు దయనీయస్థితిలో ఉన్నాయి. మండలములోని గొడుగోని పల్లి దగ్గర కుక్కలవాగు, పెద్దవాగులుగత రెండు నెలలక్రితం కురిసిన బారీ వర్షంతో వాగులు రోడ్డుపై పారినాయి. దింతో రెండు వాగులదగ్గర రోడ్లు కోతకు గురై బిటి రోడ్డు, మట్టి కొట్టుకు పోయింది. కుక్కల వాగు దగ్గర బిటిరోడ్డు గుంతలుర్పడింది. పెద్దవాగు దగ్గర రోడ్డుకు పక్కనఉన్న మట్టికొట్టుకుపోయి గుంతలు పడ్డాయి, మండలములోని శివారెడ్డిపల్లినుండిగూడుర్‌రోడ్డు, దోమనుండి ఉదన్‌రావుపల్లి రోడ్డు, పాలెపల్లి నుండి అయినాపూర్ రోడ్డు, బడెంపల్లి నుండి తాండారోడ్డు, మల్లెపల్లి నుండి బట్ల చందారంరోడ్డు, గంజిపల్లి రోడ్డు, గుంతలు అధ్వాన్నంగా ఉన్నాయి. అధికారులు పరిశీలించి మండలములోని రోడ్లు బాగుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అక్రమాలపై కొరడా ఝుళిపిస్తున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు

-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: జిల్లాలోజరుగుతున్న అక్రమాలపై జిల్లా టాస్క్‌ఫోర్సు పోలీసులుకొరడా ఝుళిపి స్తున్నారని జిల్లాఎస్పీ కె.నారాయణరెడ్డి టాస్క్ ఫోర్సు పోలీసులను అభినంధించారు. సోమ వారం జిల్లాఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాను సారం జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు.

జిల్లాటాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు వికారాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదుగల్ చిట్టంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి రూ.21,570 నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి